# లీగల్/లా ఆప్టిట్యూడ్

## బిట్ బ్యాంక్-1

★ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం దేనికి సంబంధించినది?
**- చెక్కులు, మారకపు బిల్లులు, ప్రామిసరీనోటు, బిల్ ఆఫ్ ఎక్స్ఛేంజ్**

★ న్యాయవ్యవస్థ నిర్వహించే అతిముఖ్యమైన పని?
**- సమాజంలోని వ్యక్తుల సుస్థితికి తగిన పరిస్థితిని కల్పించటం**

★ మరణ వాంగ్మూలం అంటే ఏమిటి? **- తన చావుకు దారితీసిన పరిస్థితులను గూర్చి చనిపోతున్న మనిషి చేసే ప్రకటన**

★ ముందస్తు జామీన్‌ను ఏ పరిస్థితిలో కోరుతారు?
**- అరెస్ట్ చేస్తారని భావించి ముందుగా ఒక వ్యక్తి జామీను కోరడం**

★ అవినీతి నివారణ చట్టం ఎవరికి వర్తిస్తుంది?
**- పబ్లిక్ అధికారాలను నిర్వహిస్తున్న వారందరికీ**

★ క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 144 సెక్షన్ దేనికి సంబంధించినది?
**- శాంతిభద్రతల సంస్థాపన**

★ జిల్లా కోర్టుకు, సెషన్స్ కోర్టుకు ఉన్న భేదం ఏమిటి? **- జిల్లా కోర్టు సివిల్ కేసులతో, సెషన్ కోర్టు క్రిమినల్ కేసులతో వ్యవహరిస్తాయి**

★ ప్రజాహిత వాజ్యం అంటే ఏమిటి?**- ప్రజలలో ఒక వ్యక్తి ప్రాముఖ్యం గల అంశాన్ని హైకోర్టుకు గానీ, సుప్రీంకోర్టుకుగానీ తీసుకువెళ్ళడం**

★ 'సిలాస్' అంటే ఏమిటి?
**- సెంటర్ ఫర్ ఇంప్లిమెంటింగ్ లీగల్ ఎయిడ్ స్కీమ్**

★ 'చాలామంది భగవంతుని నమ్మటం మానివేశారు కనుక, ప్రమాణాలకు కాలం చెల్లిపోయింది. కనుక న్యాయస్థానంలో సాధారణ అంగీకార, తిరస్కారాలను మాత్రమే ఉండనివ్వండి' అన్న వ్యక్తి ఎవరు?
**- వి.ఆర్. కృష్ణ అయ్యర్**

★ సర్వసమాన పౌరసంహిత (సివిల్ కోడ్) అంటే ఏమిటి?
**- ఎవరి మతాలతో సంబంధం లేకుండా చట్టం ప్రజలందరికీ ఒకే విధంగా వర్తించటం**

★ ఒక వ్యక్తిని ఎప్పుడు మరణించిన వ్యక్తిగా పరిగణిస్తారు అంటే?
**- 7 సం॥లు అతని యోగక్షేమాలు తెలియనపుడు**

★ ఉన్నత న్యాయస్థానాల న్యాయాధికార పదవిని ఏదైనా కేంద్రపాలిత ప్రాంతానికి విస్తరింపచేసే అధికారం ఎవరికి ఉంది? **- పార్లమెంట్**

★ వ్యక్తి స్వేచ్ఛకు కంచు కవచము ఏమిటి? **- హెబియస్ కార్పస్**

★ ప్రసిద్ధమైన న్యాయసూత్రాలను క్రోడీకరించిన హమ్మురాబి చక్రవర్తి పాలనాకాలం ఎంత? **- బి.సి. 1792-1750**

★ ప్రభుత్వాధికారుల అవినీతి ఆచారాలను ఏమంటారు?
**- వైట్ కాలర్ నేరాలు**

★ ప్రభుత్వ ఉద్యోగ నియామకాన్ని సవాలు చేయటానికి ఉపయోగించవలసిన రిట్? **- కోవారంటో**

★ ఇండియాలో న్యాయవాద వృత్తిలో ప్రవేశాన్ని అదుపులో పెట్టే వ్యవస్థ ఏమిటి? **- బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా**

★ అరెస్టు చేసిన వ్యక్తిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచకుండా చట్టబద్ధంగా పోలీసులు ఎంతకాలం కస్టడీలో ఉంచవచ్చును?
**- 24 గంటలు**

★ హెబియస్ కార్పస్ అంటే ఏమిటి?**- ఒక వ్యక్తిని తమముందు హాజరు పరచమని సుప్రీంకోర్టుగానీ, హైకోర్టుగానీ ఆదేశించే ఉత్తరువు.**

★ కాపిటల్ పనిష్‌మెంట్ అంటే ఏమిటి? **- మరణశిక్ష**

★ TADA అంటే ఏమిటి? **- ఉగ్రవాద, విధ్వంసక చర్యల చట్టం**

★ ఎన్నికలలో అవినీతికర పద్ధతులను ఏ చట్టం కింద వ్యవహరిస్తారు?
**- ప్రజాప్రాతినిధ్యపు చట్టం**

★ హైకోర్టులో ఫుల్‌బెంచ్‌లో ఉండవలసిన న్యాయమూర్తుల సంఖ్య ఎంత?
**- ముగ్గురు న్యాయమూర్తులు**

★ ప్రస్తుతము భారతీయ శిక్షాస్మృతిలో అమలులోలేని శిక్ష ఏమిటి?
**- యావజ్జీవ, ద్వీపాంతరవాస శిక్ష**

★ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని చేయగల వ్యవస్థ ఏమిటి?
**- పార్లమెంట్ మాత్రమే**

★ యావజ్జీవ కారాగార వాసం ఎన్ని సం॥లు? **- పూర్తి జీవితకాలం**

★ పార్టీల మార్పిడి నిరోధక చట్టం ఏ షెడ్యూల్ ఉన్నది?
**- రాజ్యాంగపు పదవ షెడ్యూల్**

★ న్యాయబద్ధంకాని నిర్బంధాన్ని ప్రశ్నించటానికి ఏ రిట్ ఉంటుంది?
**- హెబియస్ కార్పస్**

★ సుప్రీంకోర్టు జడ్జిని ఏ ఆధారాల మీద అభిశంసించవచ్చును?
**- నిరూపించబడిన అసత్ప్రవర్తన, అసమర్థత**

★ ఇండియాలో 'సతి' ఆచారాన్ని నిషేధించినది ఎవరు?
**- లార్డ్ విలియం బెంటింక్**

★ భోపాల్ గ్యాస్ దుర్ఘటన విషయంలో సుప్రీంకోర్టు దేనిని బాధ్యతగల కంపెనీగా నిర్ణయించినది? **- యూనియన్ కార్బైడ్ కంపెనీ (M.P)**

★ సర్కారియా కమిషన్‌ను ఎందుకు ఏర్పాటు చేశారు?
**- కేంద్ర, రాష్ట్ర సంబంధాలు**

★ 1909 యాక్ట్ క్రింద గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో లా కమిషన్ సభ్యుడుగా నియామకం పొందిన మొదటి భారతీయుడు ఎవరు?
**- సత్యేంద్ర సిన్హా**

★ 1214 ఎ.డి.లో ప్రసిద్ధమైన 'మాగ్నా కార్టా' మీద సంతకం చేసిన వ్యక్తి ఎవరు?
**- కింగ్‌జాన్ - II**

★ ఎలక్షన్ కమిషనర్ టి.ఎన్. శేషన్ ఎన్నికల సంస్కరణలను గూర్చిన ప్రచారాన్ని బలవంతంగా నిలుపవలసి వచ్చింది. కారణం ఏమిటి?
**- సుప్రీంకోర్టు జోక్యంతో**

★ కోవారంటో దేనికి చికిత్స?- **పరిపాలనకు సంబంధించిన ఉత్తర్వులను, దోషాలను సవరించటానికి**

★ హోటల్ యజమాని, తన హోటల్‌లో ఒక సినిమా తార మరణానికిగాను అరెస్టును వ్యతిరేకిస్తూ దేనికి అప్లై చేసుకోవచ్చు?
**- ముందు జాగ్రత్త బెయిల్**

★ భారతీయ శిక్షాస్మృతిగా పేరుగాంచిన న్యాయశాస్త్ర గ్రంథభాగాన్ని వ్రాసినవ్యక్తి ఎవరు? **- లార్డ్ మెకాలే**

★ అన్యాయానికి లోనైన ఒక వ్యక్తి న్యాయం కోసం కోర్టుకు వెళ్ళే హక్కును తెలిపే పారిభాషిక పదం ఏది? **- లోకస్ స్టాండి**

★ కుటుంబ న్యాయస్థానాల చట్టం ఆమోదించబడిన సంవత్సరం?- **1984**

★ ద్వితీయ వివాహం నేరం అవుతుంది. ఎప్పుడు అంటే?
**- ఒకరికంటే ఎక్కువ భార్యలు ఉన్నపుడు**

★ 'బెయిల్' అనేదానికి అర్థం ఏమిటి? **- అరెస్టయిన వ్యక్తి విడుదల**

★ 'తాకట్టు' అంటే ఏమిటి?- **అప్పుమీద జామీనుగా ఆస్తిని బదలాయించటం**

★ మై ఓన్ బాస్వెల్ అనేది ఒక ఆత్మకథ. దీని రచయిత ఎవరు?
**- జస్టిస్ ఎం. హిదయతుల్లా**

★ నిర్బంధంలో ఉన్న వ్యక్తిని విడిపించుకోవటానికి తగిన రిట్ ఏది?
**- హెబియస్ కార్పస్**

★ ఫిర్యాది ఏ ఆధారం మీద కొత్త తరహా వ్యాజ్యాన్ని కోర్టుముందుకు తీసుకొనిపోవచ్చు? **- ప్రజాశ్రేయస్సు విషయంలో ముడిపడి ఉంటే**

★ హక్కుల చట్టంలేని రాజ్యాంగము ఏది?
**- 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్ట్**

★ రాజ్యాంగ సంబంధమైన ప్రాథమిక మౌలిక అంశాలు కొన్ని రాజ్యాంగ సవరణ చేయటానికి గల పార్లమెంట్ అధికారాలు అతీతంగా ఉన్నాయని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
**- కేశవానంద భారతి కేసు**

★ శారద చట్టం ఏ సం॥లో చేయబడినది? **- 1930**

★ శారద చట్టం క్రింద పెండ్లికి న్యాయబద్ధంగా అనుమతించదగి న వయస్సు ఎంత? **- పురుషుడు 18 సం॥లు, స్త్రీ 14 సం॥లు**

★ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందూ స్త్రీ సంతానానికి ఆస్తి హక్కు ఉండాలి అనే ఒక గణనీయమైన శాసనం చేసింది? శాసనం వలన ఉపయోగం ఏమిటి? **- హిందూ స్త్రీ సంతానం వారి తండ్రికి చెందని ఏడి ఆస్తి నుండి భాగం కోరవచ్చు**

★ విపర్యయ విచక్షణ అంటే ఏమిటి? **- సాంఘీకంగా, ఆర్థికంగా బలహీనమైన వర్గాలకు, అసమానతల దోపిడీల కారణంగా లాభం కల్గివా ప్రత్యేకమైన విచక్షణ**

★ సుందర్‌లాల్ పట్వాకు, కేంద్రతీర్పు ప్రభుత్వానికి మధ్య నడచిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఏది? **- ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిస్మిస్ చేసే రాష్ట్రపతి ఉత్తర్వు యొక్క రాజ్యాంగ బద్ధత**

★ 1935 చట్టం క్రింద ప్రాంతాల (రాష్ట్రాల) కాంగ్రెస్ మంత్రి వర్గాలు ఎందుకు రాజీనామా చేశాయి?- **గవర్నర్ జనరల్ ప్రకటనలోని యుద్ధ లక్ష్యాలు కాంగ్రెస్ నాయకత్వాన్ని సంతృప్తి పరచలేదు**

★ ఒక మైలురాయి వంటి కేశవానంద భారతీ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ సవరణకు సంబంధించిన తీర్పు ఏది?- **ప్రాథమిక నిర్మాణాన్ని, ప్రాథమిక లక్షణాలను నాశనం చేయటానికి ఉపయోగించరాదు**

★ భారత రాజ్యాంగంలో "జుడిషియల్ రివ్యూ" అంటే ఏమిటి?
**- చట్టసంబంధమైన చర్యల చెల్లుబడిని సమీక్షించటం.**

★ ప్రజాస్వామ్య సమాజంలోట న్యాయబద్ధ పరిపాలన అనేది ఒక నిబంధన దీని అర్థం ఏమిటి?- **న్యాయాన్ని అక్షరాలా అనుసరించి ప్రవర్తించటం**

★ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి నియామకంలో అత్యంత నిర్ణయాత్మక పాత్ర ఎవరిది? **- రాష్ట్రపతి**

★ బ్రిటిష్ పాలన కాలంలోని అత్యున్నతమైన అప్పీలు కోర్టు ఏది?
**- ప్రీవీ కౌన్సిల్‌కు చెందిన న్యాయ నిర్ణయ సంఘం**

★ అంతర్జాతీయ న్యాయస్థానంలో ఎందరు న్యాయమూర్తులు ఉన్నారు?- **15**

★ "జెనొసైడ్" అంటే ఏమిటి? **- ఒక జాతి, మతం, తెగల జనాభాను ఎన్నుకొని మందలు మందలుగా చంపటం**

★ శారద చట్టం దేనికి సంబంధించినది?
**- బాల్య వివాహాలను నిషేదించే చట్టం**

★ 1992 బయోడైవర్సిటీ కన్వెన్షను ఎక్కడ జరిగింది?- **రియోడిజనిరో**

★ ఫస్ట్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు అంటే ఏమిటి? **- ఒక సమాచారదాత ఒకడు చేసిన విచారణ యోగ్యమైన నేరాన్ని గూర్చి పోలీసు వారికి ఇచ్చే సమాచారం**

★ ఇండియాలో లోక్ అదాలత్ పరిష్కరించిన అత్యధిక సంఖ్య కేసులు గల రాష్ట్రం ఏది? **- మహారాష్ట్ర**

★ ప్రజలకు మొట్టమొదటగా న్యాయసూత్రాలను క్రోడీకరించిన వ్యక్తి ఎవరు? **- మోసెస్**

★ నా యౌవనంలో నేను న్యాయవాద వృతిని చేపట్టాను ప్రతికేసునూ నా భార్యతో వాదించాను. అది నాదవడ కిచ్చిన కండరాల సత్తువ నా జీవితం అంతా నిలిచి వుంది" అని తన తండ్రి ఇలా చెప్పాడు దేనిలో?
**- వండర్ లాండ్‌లో ఆలైస్**

★ ఇండియాలో న్యాయవాది వర్గంలో ప్రవేశం పొందిన తొలిమహిళ?
**- జానకీ అమ్మాళ్**

★ హైకోర్టు న్యాయమూర్తుల పెన్షన్ ఏ విధంగా చెల్లిస్తారు?
**- భారతదేశపు కన్సాలిడేటెడ్ నిధి నుండి**

★ ఒక చట్టాన్నిగానీ, ఒక సవరణనుగానీ, 9వ షెడ్యూలులో చేరిస్తే కలిగే ఫలితం ఏమిటి? **- అది న్యాయపరిధిలో విచారింప దగని దవుతుంది**

★ "జుడీషియల్ రివ్యూ" సిద్ధాంతము" దేని మీద ఆధారపడినది?
**- సహజన్యాయసూత్రం**

★ ఒక మనిషి మరొక మనిషిని చంపుతుండగా నీవు చూస్తే న్యాయ బద్ధంగా నీవేమి చేయాలి? **- పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఇవ్వాలి**

★ ఒక నేరానికి శిక్షపొందిన వ్యక్తి మరల అదే నేరానికి రెండవమారు శిక్షింపరాదు? ఈ నియమాన్ని వ్యక్తం చేయటానికి రాజ్యాంగం వాడిన పరిభాష ఏది? **- (డబల్ జియోపార్డి) జంటప్రమాదము**

★ న్యాయ విషయాలలో దేనిని న్యాయ శాస్త్రంగా లేదా న్యాయతత్వంగా వ్యవహరించవచ్చు? **- న్యాయవిజ్ఞానము**

★ "రైట్ టు లైఫ్" అంటే ఏమిటి? **- రాజ్యాంగ చట్టపు హక్కు**

★ ఒక హోటల్‌లో బసచేసిన సినీతార మరణించిన సందర్భంగా అరెస్ట్ కాబోతున్న ఆ హోటల్ యజమాని ఏ పద్ధతి ద్వారా నిర్బంధం నుండి విడుదల కావచ్చు? **- యాంటిసిపేటరీ బెయిల్**

★ **"పాలీగమీ"** ఏ ఆచారాన్ని సూచిస్తుంది?
**- ఒకరి కంటే ఎక్కువ భార్యలు ఉండటం.**

★ లోక్‌సభ సభ్యుల ఎన్నికను పాలించే "లా" ఏది?
**- 1951 నాటి ప్రజాప్రతినిధుల చట్టం**

★ "రిట్ పిటీషన్"ను ఏకోర్టులో దాఖలు చేయవచ్చు?-హైకోర్టులో

★ హెబియస్ కార్పస్ రిట్‌ను సాధారణంగా దేనికోసం కోరుతారు?

- న్యాయవిరుద్ధంగా నిర్బంధింపబడిన వ్యక్తిని విడుదల చేయటానికి

★ బార్ కౌన్సిల్ స్థాపించిన జాతీయ న్యాయ విద్యాలయం ఉన్నది ఎక్కడ?

- బెంగళూరు

★ రాజకీయ రంగంలో "ఫోర్త్ ఎస్టేట్" అనేది? - పత్రికా రంగం

★ యూనివర్సల్ అడల్ట్ సఫ్రేజ్ అంటే ఏమిటి?

- 18సం॥ల వయసు వారందరికీ ఓటు హక్కు ఉంటుంది

★ ఇండియాలో ఓటింగ్‌కు సంబంధించిన సాధారణ విధానం ఏమిటి?

- ఒక మనిషి - ఒక ఓటు

★ "జుడిషియల్ రివ్యూ" సిద్ధాంతము అంటే దేనిపై అధికారం ఉండటం?

- శాసనసభ ఆమోదించిన శాసనాల చెల్లుబడిని తనిఖీ చేయడం

★ అటార్నీ జనరల్ ముఖ్య విధి ఏమిటి?

- ప్రభుత్వానికి న్యాయ వ్యవహారాలలో సలహాలివ్వడం

★ భారత రాష్ట్రపతి ఎన్నిక వివాదం ఎవరికి విన్నవించబడుతుంది?

- సుప్రీంకోర్టు

★ ఉచిత న్యాయ సహాయానికి సంబంధించిన అధికారం ఏది?- Art 39 A

★ పౌరులకు ఒకే న్యాయస్మృతికి సంబంధించిన ఆర్టికల్ ఏది?- Art 44

★ దేశంలో తొలి బోనస్ కమిషన్ ఎప్పుడు ఏర్పాటైనది? -1924

★ కార్మికులు పనిచేస్తున్న ఏ కర్మాగారానికి బోనస్ చెల్లింపుల చట్టం వర్తిస్తుంది? - విద్యుచ్ఛక్తి లేకుండా 20 మంది కార్మికులు

★ TADA చట్టం సంవత్సరము? - 1985

★ NASA చట్టం చేసిన సంవత్సరము? - 1980

★ P. D (ప్రివెంటల్ డిటెక్షన్) చట్టం సం॥? - 1950

★ రాజభరణాల రద్దుకేసులో సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేయ టానికి చేసిన రాజ్యాంగ సవరణ ఏది? - 26వ రాజ్యాంగ సవరణ

★ బ్యాంకుల జాతీయకరణ కేసులో నష్టపరిహారాన్ని నిర్ణయించటానికి చేసిన సవరణ? - 25వ రాజ్యాంగ సవరణ.

★ గోలక్ నాథ్ కేసు ఏ సం॥? - 1967

★ గోలక్ నాథ్ కేసు యొక్క సుప్రీంకోర్టు తీర్పు ఏమిటి?

- పార్లమెంట్ ప్రాథమిక హక్కులను సవరణ చేయరాదు

★ 1955లో బెలా బెనర్జీ కేసు సందర్భంగా చేసిన రాజ్యాంగ సవరణ?

- 4వ రాజ్యాంగసవరణ

★ 1964లో భూ సంస్కరణల చట్టాల అమలుకై చేసిన రాజ్యాంగ సవరణ? - 17వ రాజ్యాంగ సవరణ

★ రాజ్యాంగ మొదటి సవరణలో (1951) ముఖ్యాంశాలు ఏమిటి?

- 1. రిజర్వేషనులకు రాజ్యాంగబద్ధత కల్పించడం,

2. జమీందారీలను రద్దు చేయటం.

★ MISA చట్టం చేసిన సంవత్సరము? - 1971

★ TADA చట్టం రద్దయిన తేదీ? - 1995 మే 23

★ A.K గోపాలన్ Vs State of Madras కేసు ఏ సంవత్సరము?

- 1952సం॥

★ మహమ్మద్ హానిఫ్ ఖురేష్ vs State of Bihar దేనికి సంబంధించినది? - గోవధ నిషేదం, వృత్తి స్వాతంత్ర్యం

★ COFEPOSA చేసిన సం॥? - 1974 conversion of foreign Exchange and prevension of smugling activities

★ విజయ్‌కాటన్ మిల్స్ vs State of Azmeer దేనికి సంబంధించినది?

- కార్మికుల శ్రమకు తగిన ఫలితం లభించేలా చట్టాలు చేయడము

★ సజ్జన్‌సింగ్ vs state of Rajastan దేనికి సంబంధించినది?

- 1965 భూసంస్కరణలు

★ ఆర్టికల్ 50వ నిబంధన అనగానేమి?

- కార్యనిర్వాహక వర్గాన్ని, న్యాయవ్యవస్థను వేరు వేరుగా ఉంచాలి

★ ఆర్టికల్ 235 నిబంధన అనగా ?

- దిగువ న్యాయస్థానాలపై హైకోర్టుకు గల నియంత్రణ

★ ఆర్టికల్ 226వ నిబంధన అనగా?- పౌరుల ప్రాథమిక హక్కుల రక్షణకై హైకోర్టులు 5రకాల రిట్లను జారీచేయవచ్చును

★ భారతదేశంలో మొత్తం హై కోర్టుల సంఖ్య? - 25

★ భారతదేశ సుప్రీంకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి?

- H.J. కానియా

★ 129వ నిబంధన అనగా?

- సుప్రీంకోర్టు, కోర్టు of Records గా వ్యవహరించటం

★ 133వ నిబంధన అనగా?- హైకోర్టుల నుండి సివిల్‌కేసుల్లో వచ్చే అప్పీళ్ళు

★ మొదటి సుప్రీంకోర్టు మహిళా న్యాయమూర్తి? - ఫాతిమా బీవి

★ కశవానంద భారతికేసు ఏ సంవత్సరంలో సుప్రీంకోర్టు తీర్పునిచ్చినది?

- 1973

★ పత్రికా స్వేచ్ఛను ఇచ్చిన నిబంధన? - 19 (A)

★ అరెస్టు చేసిన 24 గంటలలో కోర్టుకు హాజరు పరచాలని చెప్పిన నిబంధన? - ఆర్టికల్ 22

★ ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పిన నిబంధన? - ఆర్టికల్ 19బి

★ ప్రాణ రక్షణ హక్కు కల్పించిన నిబంధన? - ఆర్టికల్ 21

★ 14సం॥లోపు బాలకార్మికులచే ప్రమాదకర పరిశ్రమలలో పని చేయించరాదని చెప్పిన నిబంధన? - ఆర్టికల్ 24

★ సుప్రీంకోర్టు నుండి పౌరుడి ప్రాథమిక హక్కులను పరిరక్షించటానికి "రిట్ల"ను ఏ నిబంధన ప్రకారం జారీచేస్తుంది?- ఆర్టికల్ 32 ప్రకారం

★ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, న్యాయమూర్తులను నియమించేది?

- భారత రాష్ట్రపతి

★ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య? - 30 + 1 మంది

★ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు ఎంత?

- 65 సం॥లు

★ బాల నేరస్తులనగా ఎవరు?

- దొంగతనాలు చేసిన 16సం॥ల దాటిన వారు

★ బాలనేరస్థులను ఎక్కడికి పంపిస్తారు ? - బోస్టన్ స్కూల్

★ జిల్లా జడ్జిలను నియమించేది ఎవరు? - గవర్నర్

★ భారత ప్రభుత్వ న్యాయ సలహాదారుడు ఎవరు?- అటార్నీ జనరల్

★ అటార్నీ జనరల్‌ను నియమించేది ఎవరు? - భారత రాష్ట్రపతి

★ అడ్వకేట్ జనరల్‌ను నియమించేది ఎవరు? - గవర్నర్

★ క్రింది న్యాయస్థానాలలో ప్రభుత్వం తరుపున, పోలీస్ తరుపున వాదించేది ఎవరు? - పబ్లిక్ ప్రాసిక్యూటర్

★ రాష్ట్రాల ప్రభుత్వ న్యాయ సలహాదారుడు ఎవరు? - అడ్వకేట్ జనరల్

★ హెబియస్ కార్పస్ అనగానేమి? - ఒక పౌరుడిని అరెస్ట్ చేస్తే 24గంటలలోపు దగ్గరలోని మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచవలెను

★ మాండమస్ అనగా నేమి? - న్యాయస్థానాలు ఒక అధికారి లేదా సంస్థ తాను నేరవేర్చ వలసిన విధులు నిర్వర్తించమని ఇచ్చే ఉత్తర్వు

★ ప్రొహిబిషన్ అనగానేమి?-ఉన్నత న్యాయస్థానానికి జారీచేసే ఆజ్ఞ

★ సెర్షియొరారి అనగా నేమి? - ఈ రిట్‌ను ప్రొహిబిషన్‌తో కలిపి కోర్టు జారీ చేస్తుంది. దిగువ స్థాయిలలో గల కోర్టు కేసు విచారణ నిలుపుదల చేయటమేకాక కేసును పై న్యాయస్థానానికి బదిలి చేయవలెను

★ కోవారంటో అనగానేమి? - సక్రమమైన అధికారం లేకుండ ప్రభుత్వరంగంలోను, ప్రజాసంస్థలలోను అధికారం నడిపించే వ్యక్తులను అవిధులు నిర్వహించకుండా ఈ ఆజ్ఞ జారీ చేస్తుంది

★ "జువనైల్ డెలిన్క్వెన్సీ అనగా నేమి?- నేరాలు చేసిన 16సం॥లోపువారు

★ ఇండియన్ పీనల్‌కోడ్ చట్టం ఏ సం॥? - 1860

★ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చట్టం ఏ సం॥? - 1898

★ "ఎవిడెన్సి" ఏ సం॥? - 1872

★ భారత పౌరసత్వ చట్టం? - 1955

★ హిందూ code చట్టం ఎప్పుడు? - 1955

★ Child మ్యారేజి రిస్ట్రెయింట్ చట్టం? - 1929

★ S.P.G. స్పెషల్ ప్రొటక్షన్ గ్రూప్ చట్టం? - 1988

★ ఫ్యామిలీకోర్టు చట్టం? - 1984

★ వెట్టిచాకిరీ రద్దుచట్టం ఏ సం॥? - 1976

★ బాలకార్మిక రద్దు చట్టం? - 1986

★ వినియోగదారుల రక్షణ చట్టం? - 1986

★ "ఎబ్‌డక్ట్" అనగానేమి? - అపహరణం

★ "ఎబెట్" అనగానేమి? - నేరప్రేరణ

★ ఎబుగేట్ అనగానేమి? - రద్దు చేయుట

★ "ఎకమ్ ప్లిస్" అనగానేమి? - ఒక నేరంలో గాని ఒక తప్పుడు పనిలోగాని నేరస్తునితో సహకరించిన వ్యక్తి

★ "ఎక్యూస్డ్" అనగానేమి? - నిందితుడు

★ "ఎక్విటల్" అనగానేమి? - విడుదల

★ "ఎడ్‌జర్న్" అనగానేమి? - వాయిదా వేయుట

★ "ఎడ్‌జుడికేషన్" అనగా నేమి? - న్యాయ నిర్ణయం తీర్పు

★ "ఎడ్‌మానిషన్" అనగానేమి? - మందలింపు చర్య

★ "అడల్‌టరీ" బి అనగానేమి? - వ్యభిచారం

★ "అఫిడవిట్" అనగానేమి? - ప్రమాణ పత్రం

★ "ఆలిమని" అనగానేమి? - భార్యభర్తలు విడిపోయినపుడు భర్త భార్యకు గాని, భార్య భర్తకుగాని ఇచ్చే జీవన భృతి

★ "ఆమ్నెస్టీ" అనగానేమి? - క్షమాభిక్ష

★ "ఎటాచ్‌మెంట్" అనగానేమి? - జప్తు చేయుట

★ "బిగామి" అనగానేమి?- రెండో వివాహము, భర్తగాని, భార్యగాని బతికి ఉండగా రెండవ పెళ్లి చేసుకొనుట

★ "కన్ ఫెషన్" అనగానేమి? - నేరం ఒప్పుకోలు

★ "కమ్యూటేషన్ ఆఫ్ సెంటెన్స్" అనగానేమి? - శిక్షతగ్గింపు, మార్పిడిచేయు, మదింపుచేయు

★ "కేవియట్" అనగానేమి? - హెచ్చరిక

★ "కేపిటల్ పనిష్‌మెంట్"? - మరణదండన, ఉరిశిక్ష

★ కాంజుగల్ రైట్స్ అనగా నేమి? - దాంపత్యహక్కులు (వైవాహిక హక్కులు)

★ "కాన్స్‌ప్రెసి" అనగానేమి? - కుట్ర, గూడుపుఠాణి

★ "కన్ విక్షన్ అనగా"? - నేర నిర్ణయం, శిక్షవెప్పడం

★ "ఈజ్ మెంట్" అనగానేమి? - అనుభోగ హక్కు

★ "ఎక్స్ టార్షన్" అనగానేమి? - బలవంతంగా లాక్కోవడం

★ "ఇన్ జంక్షన్" అనగానేమి? - నిషేధ ఉత్తర్వు

★ "ఇన్‌క్వెస్ట్" అనగా? - మరణ విచారణ

★ "జుడీషియల్ రివ్యూ" అనగానేమి? - న్యాయ సమీక్ష

★ "లార్‌సెని" అనగానేమి? - దొంగతనం

★ "లాక్ అవుట్" అనగానేమి? - యాజమాన్యం చేత సంస్థ తాత్కాలిక మూసివేత

★ "లోకస్ స్టాండి" అనగా? - జోక్యం చేసుకొనే హక్కు

★ "పవర్ of అటార్నీ" అనగానేమి? - అధికార దత్తపత్రం

★ "రెస్‌జుడికేట్" అనగా - పూర్వనిర్ణయం

★ "సబ్ జుడిస్" అనగానేమి? - కోర్టు విచారణలో ఉన్న

★ "కొవారెంట్" అనగానేమి? - అధికారపృచ్ఛ

★ "వారెంట్" అనగానేమి? - ఖైదు చేయుటకు అధికార పత్రం

★ "క్రిమినల్ ఇంటిమిడేషన్" అనగానేమి? - బెదిరింపు నేరం

★ "సక్సెషన్" అనగానేమి? - వారసత్వం

★ "కాజింగ్ డెత్ బై నెగ్లిజన్స్" అనగానేమి? - అజాగ్రత్త వలన మరణం కలుగుచేయుట

★ "డౌరిడెత్" అనగానేమి? - వరకట్న మరణం

★ వరకట్న నిషేధ చట్టం ఏ సం॥లో చేయబడినది? - 1961

★ "అన్‌లాఫుల్ అసెంబ్లీ" అనగానేమి? - చట్ట విరుద్ధ అక్రమ సంఘ సమావేశం

★ "థెఫ్ట్ ఈజ్ ఎ రాబరి, వాలంటర్లీ కాసింగ్ వార్ట్ ఆర్‌డెల్" అనగానేమి? - దోపిడిలో దొంగతనం లేక దౌర్జన్యము చేసి వస్తువులను అపహరించుట జరిగి ఉండుట

★ "డెకాయిటి" అనగానేమి? - బందిపోటు దొంగతనం

★ "చీటింగ్" అనగానేమి? - వంచన, లేక మోసం చేయుట

★ "క్రిమినల్ ట్రెస్‌పాస్" అనగానేమి? - అతిక్రమణనేరం

★ "డిఫమేషన్" అనగానేమి? - పరువునష్టం దావా

★ పారిశ్రామిక వివాద చట్టం ఏ సంవత్సరము? - 1947

★ "వెండర్" అనగానేమి? - విక్రయదారుడు

★ "సెడిషన్" అనగానేమి? - దేశద్రోహం

★ "బర్డెన్" of "ప్రూఫ్" అనగానేమి? -ఋజువు భారం

★ ఇండియన్ పీనల్ కోడ్‌లోని 378వ సెక్షన్ ఏమి తెలియచేస్తుంది? - దొంగతనం (థెఫ్ట్)

★ I.P.Cలో క్రిమినల్ కాన్‌స్పిరసీను తెలియచేసే సెక్షన్ ఏది? -120 (A)

★ I.P.C లోని 302వ సెక్షన్ దేనికి సంబంధించినది? - మర్డర్

★ రేప్‌ను తెలియ చేసేటటువంటి 376వ సెక్షన్ ఏ కోడ్‌లో కలదు? - ఇండియన్ పీనల్‌కోడ్

★ "అటెమ్ప్ట్ టు మర్డర్" ను తెలియచేసే I.P.C సెక్షన్ ఏది? - 307

★ "రాబరీ" ఏ సెక్షన్‌లో వివరించబడినది? - 392

★ 268వ సెక్షన్ ఏమి తెలుపుతుంది? - పబ్లిక్ న్యూసెన్స్

★ "ఎబెట్‌మెంట్"ను వివరించే I.P.C సెక్షన్ ఏది? - 107

★ I.P.Cలోని 497"వ సెక్షన్ చెప్పేదేమి? - "అడల్టరీ" గురించి

★ ఇండియన్ పీనల్ కోడ్‌లో చీటింగ్ గురించి తెలియచేసే సెక్షన్ ఏది? - 420

★ 395వ సెక్షన్ [I.P.C] ఏమి చెబుతుంది? - డెకాయిటి [Decoity]

★ "Right of private Defence"ను వివరించు I.P.C సెక్షన్?- 96

★ Dowry Deathని వివరించే I.P.C సెక్షన్ ఏది? - 304 (B)

★ కాసింగ్ of Death by Negligence ని వివరించునది? - I.P.C లోని 304 "A" సెక్షన్

★ ఇండియన్ పీనల్ codeలోని 498 "A" సెక్షన్ దేనికి సంబంధించినది? - వివాహిత అయిన స్త్రీ భర్తతోగాని, బంధువులతోగాని వేధింపులకు గురికావడానికి సంబంధించినది

★ "క్రిమినల్ డెఫమేషన్" ను చెప్పె I.P.C సెక్షన్? - 500

★ భారత పిచ్చివాళ్ళ చట్టం ఎప్పుడు చేయబడినది? - 1912సం॥

★ మోటర్ వాహనాల చట్టం ఎప్పుడు చేయబడినది? - 1939సం॥

★ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జూదచట్టం చేయబడిన సం॥ఏది? - 1974

★ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అబ్కారీచట్టం ఈ సం॥లో చేయబడినది? - 1968

★ అతి పురాతనమైన పోలీస్ సాయుధ దళం ఏది? - అస్సాం రైఫిల్స్

★ అస్సాం రైఫిల్స్ ఏ సం॥లో స్థాపించబడినది? - 1835

★ భారతీయ భద్రతా చట్టం చేయబడిన సంవత్సరము? - 1980

★ భారతదేశంలో చట్టం తయారు చేయుటకు మూలమైన ఆధారం ఏది? - రాజ్యాంగము

★ "లా" అండ్ ఆర్డర్" ఏ జాబితాలో వున్నది? - రాష్ట్రజాబితాలో వున్నది

★ రాజ్యాంగ మౌలిక స్వభావం తప్ప ఏ భాగాన్నయినా మార్చే అధికారం పార్లమెంట్‌కు ఉందని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది? - కేశవానంద భారతికేసు

★ అంతర్జాతీయ న్యాయస్థానానికి న్యాయమూర్తిగా ఎన్నికయిన మొట్టమొదటి భారతీయుడు ఎవరు? - బి.యన్.రావు

★ కంటెంప్ట్ of court అనగానేమి? - న్యాయస్థానం. ఆ దేశాన్ని లేదా తీర్పుని ధిక్కరించడము

★ "లోక్ ఆదాలత్"ను నియమించేది ఎవరు? - లీగల్ ఎయిడ్ సొసైటి

★ రాష్ట్రస్థాయిలో నేరస్థులకు క్షమాభిక్ష పెట్టగల వారు ఎవరు? - గవర్నర్

★ రాజ్యాంగము 352 అధికరణం దేనికి సంబంధించినది? - అంతరింగక అత్యవసర పరిస్థితి ప్రవేశపెట్టడం

★ భారత దేశంలో మొట్టమొదటి న్యాయసంఘం అధ్యక్షుడు ఎవరు? - లార్డ్ మెకాలే

★ మన దేశంలో న్యాయవ్యవస్థ ఎటువంటింది? - సర్వ స్వతంత్రమైనది

★ మన రాజ్యాంగములోని ఆదేశిక సూత్రములు?- న్యాయపరమైని కావు

★ భారత అటార్నటీ జనరల్ అంటే ఏమిటి? - కేంద్ర ప్రభుత్వ సర్వోన్నత న్యాయశాస్త్రాధికారి

★ ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతానికి మొదటి లోకాయుక్తగా ఎవరిని నియమించారు? - రాజేంద్రనాథ్ అగర్వాల్

★ రాజ్యాంగంలోని ఏ భాగాన్ని కోర్టు ద్వారా అమలు జరిపించవచ్చు? - ప్రాథమిక హక్కులు

★ 43వ రాజ్యాంగ సవరణ ప్రాధాన్యత ఏమిటి? - న్యాయస్థానాల హక్కుల పునరుద్ధరణ

★ "న్యాయ సమీక్ష" అనే సిద్ధాంతాన్ని రాజ్యాంగ నిర్మేతలు ఎందుకు ప్రతిపాదించారు? - ఫెడరల్ వ్యవస్థ పరిరక్షణకు

★ "డీ జ్యూరీ" అంటే ఏమిటి? - చట్టబద్ధమైన

★ "ఇన్‌ఫార్మెంట్" అనగా ఎవరు? - నేరాన్ని గురించి పోలీసులకు తెలియచేయు వ్యక్తి

★ సుప్రీంకోర్టు న్యాయమూర్తి రాజీనామాను ఎవరికి పంపుతాడు? - రాష్ట్రపతికి

★ ఓటర్ల జాబితాను తాజాగా ఉంచే భాధ్యత ఎవరిది? - ఎలక్షన్ కమీషన్‌ది

★ రాజ్యాంగ సవరణకు ఎన్ని పద్ధతులు సూచించారు? - 3

★ "ఇన్‌జక్షన్" అంటే ఏమిటి?-ఒక పనిని నిలుపుదల చేసే ఉత్తర్వు

★ ప్రతిఫలం లేకుండా ఆస్థిని మరొకరికి బదిలీ చేయడాన్ని ఏమంటారు? - గిఫ్ట్ (కానుక, విరాళం)

★ ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అమలులో గల రాజ్యం? - స్విట్జర్లాండ్

★ గవర్నర్ జీతభత్యాలను ఎవరు నిర్ణయిస్తారు? - పార్లమెంట్ చట్టం ద్వారా

★ భార్యాభర్తలలో ఎవరైనా ఒకరు మతం మారితే మిగిలినవారు విడాకులను కోరుకోవచ్చునా? - కోరుకోవచ్చును

★ "కాపీ రైట్" అంటే ఏమిటి? - యాభై సంవత్సరాల దాకా రచయితకి వుండే హక్కు

★ "బైలాస్" అనగానేమి? - కంపెనీ నియమావళి

★ "పెర్జురీ అంటే అర్థము ఏమిటి? - ప్రమాణం చేసి తప్పుడు సాక్ష్యం ఇవ్వడం

★ "ప్రివిలేజ్‌మోషన్" అనగానేమి? - సభాహక్కుల తీర్మానం

★ స్నాప్ ఓట్ అంటే ఏమిటి? - ఆకస్మాతుగా ఓటింగుకు పిలవటం

★ రాష్ట్రాల మధ్యతగాదాలు తల యెత్తితే విచారించేది ఎవరు? - అంత రాష్ట్రమండలి. [Inter State Council]

★ "తీన్‌భిగా" ఏ దేశాలకు సంబంధించినది? - ఇండియా - బంగ్లాదేశ్

★ అంతర్జాతీయ న్యాయస్థానం ఎక్కడ ఉన్నది? - దిహేగ్

★ "ఇంటర్‌పోల్" అనగానేమి? - అంతర్జాతీయ పోలీస్ సంస్థ

★ ఒక హైకోర్టు జడ్జిపై అవినీతి ఆరోపణలు నిరూపించబడితే అతనిని ఆ పదవి నుంచి ఎవరు తప్పిస్తారు? - పార్లమెంట్ సిఫారసు పై రాష్ట్రపతి

★ ప్రాథమిక హక్కులు పార్లమెంట్‌కన్నా పెద్దవి అని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది? - గోలక్‌నాథ్ కేసు

★ భారత రాజ్యాంగంలో అతిపెద్ద సవరణ? - 42వ సవరణ

★ భారత అటార్నీ జనరల్ ఎవరు? - గులామ్-ఇ-వాహనవతి

★ "51"వ అధికరణ ఏమి తెలియచేస్తుంది? - అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

★ సుప్రీంకోర్టు ఏర్పాటు, స్వభావ స్వరూపం ఏ ఆర్టికల్? - **124Art**

★ 139వ అధికరణ ఏమి తెలియచేస్తుంది?

- **రిట్లను జారీచేసే సుప్రీంకోర్టు అధికారపు వివరాలు**

★ భారతరాజ్యాంగానికి "ఆత్మ" వంటిదని ఏ భాగాన్ని పిలుస్తారు?

- **ప్రవేశిక**

★ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగము? - **భారతరాజ్యాంగము**

★ ప్రభుత్వోద్యోగాలలో సమాన అవకాశాలు రాజ్యాంగంలో ఏ నిబంధన ద్వారా కల్పించబడినది? - **16వ నిబంధన**

★ ఏ అధికరణ క్రింద సుప్రీంకోర్టు తానిచ్చిన తీర్పును లేక ఆదేశాన్ని సమీక్షించుకునే అధికారం కలదు? - **137వ అధికరణం**

★ సుప్రీంకోర్టు, హైకోర్టు అధికారాలను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా తగ్గించినారు? - **42వ సవరణ**

★ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాల విచారణకు నియమించబడిన సంఘం ఏది? - **సర్కారియా కమిషన్**

★ రాజ్యాంగంలో 143వ అధికరణ దేనికి సంబంధించినది?

- **రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా అడగడం**

★ "క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్" అనగా నేమి?

- **నేరంగా పరిగణించదగిన విశ్వాస భంగం**

★ "పీనల్" అంటే ఏమిటి? - **శిక్ష, దండన**

★ కోర్టు ముందున్న వివాదంలో నిజనిర్ధారణ చేయడానికి ప్రాధాన్యత ఇవ్వబడేది ఏది? - **ప్రత్యక్షసాక్ష్యం**

★ "పెండెంట్ లిటే" అనగానేమి? - **కేసు నడుస్తున్నపుడు**

★ ఒక క్రిమినల్ కేసులో చివరిదశ ఏమిటి? - **విచారణ**

★ సంద్రప్రభుత్వ నిఘా విభాగాన్ని నియమించువారు?

- **హోం శాఖమంత్రి**

★ "ఆర్బిట్రేషన్" అనగా ఏమిటి? - **మధ్యవర్తిత్వం**

★ "వేలిడ్ కాంట్రాక్టు" అనగానేమిటి?

- **చట్టం ప్రకారం రెండు వర్గాలు అమలు చేయగల ఒప్పందము**

★ "ప్లైంటిఫ్" అనగా? - **వాది**

★ ఒక సమావేశం చట్ట విరుద్దమైనదిగా పరిగణింపబడటానికి సమావేశమవటానికి కావలసిన సంఖ్య? - **5, అంతకు మించి**

★ దిగువ న్యాయస్థానం చేస్తున్న విచారణను ఆపి ఆ కేసును మరొక కోర్టుకు బదిలీ చేయమని హైకోర్టు జారీ చేసే "రిట్" ఏది?

- **సెర్షియోరరీ**

★ తన అధికార పరిధిని దాటి మించకుండా, ఒక న్యాయస్థానం వ్యవహరించకుండా నిలుపడానికి పై న్యాయస్థానం జారీ చేసే రిట్?

- **ప్రొహిబిషన్**

★ సక్రమమైన అధికారం లేకుండా ప్రజాసంస్థలలో అధికారం చెలాయించే వ్యక్తులకు ఆ అధికారాన్ని చెలాయించుకుండా ఆపడానికి జారీ చేసే రిట్? - **కొవారంటో**

★ ట్రిబ్యునల్ హోదా లేకుండా న్యాయసంస్థలుగా ఉండేవి?

- **విచారణ సంఘాలు**

★ వివాహం వలన సంక్రమించే హక్కులు, విధులు అనే వాటికి సంబంధించిన పదం ఏది? - **Conjugal**

★ మరణాన్ని సూచించడానికి న్యాయసంబంధమైన పదం ఏది?

- **కాపా మోర్టిస్**

★ వీలునామా ప్రకారం ఆస్థిపై పరస్పరంగా సక్రమించే మిగులు హక్కు ఏది? - **క్రాస్ రిమైండర్స్**

★ "ఎక్స్‌ట్రెడిషన్" అంటే ఏమిటి?

- **ఒక వ్యక్తిని నిందితుడని చెప్పబడిన రాజ్యానికి అప్పగించుట**

★ "ప్రైజ్‌కోర్టు" అంటే ఏమిటి? - **సముద్రంపై పట్టుబడ్డ శత్రువుకు సంబంధించి విచారణ చేసే న్యాయస్థానాలు**

★ "Jurisprudence"అంటే ఏమిటి? - **న్యాయశాస్త్ర అధ్యయనం**

★ అంతర్జాతీయ న్యాయశాసనం అనగానేమి?

- **దేశాల మధ్య వివాదాల పరిష్కారానికి ఉపయోగించేది**

★ "కేసు"లా" అంటే ఏమిటి?

- **ఒక న్యాయస్థానం శాసనానికి ఆధారం కావడం**

★ వాంగ్మూలం ఇచ్చేవారిని ఏమంటారు? - **డిపోనెంట్**

★ "సెలిబిసీ" అంటే ఏమిటి? - **వివాహమాడకుండా ఉండుట**

★ నిస్వార్థంగా న్యాయస్థానానికి సలహా ఇచ్చే వ్యక్తిని ఏమంటారు?

- **ఏమికస్ క్యూరి**

★ పూర్వమే నిర్దోషిగా విముక్తుడైన వ్యక్తిని ఏమంటారు?

- **ఆట్రిఫాయిస్ ఎక్విట్**

★ అధికార భాషగా ఇంగ్లీషు వాడకాన్ని 15సంగల గడువు కాలం తరువాత కూడ ఎలా పొడగించారు? - **పార్లమెంట్ చట్టం ద్వారా**

★ సర్వోన్నత న్యాయాధిపతి పదవీ విరమణ వయస్సు ఎంత?- **65సంగలు**

★ "రిట్"లను జారీ చేయునది? - **సుప్రీంకోర్టు, హైకోర్టులు**

★ భారత పరిపాలనకు రాజ్యాంగ అధికారం ఏది?- **భారత రాజ్యాంగము**

★ భారత రాజ్యాంగము జమ్మూ-కాశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని ఏ అధికరణ ద్వారా కలుగచేసినది? - **370వ అధికరణ ద్వారా**

★ ఆరు నెలల తరువాత జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ విధంగా పొడుగిస్తారు? - **ప్రత్యేక మెజారిటీతో పార్లమెంటు ఆమోదంతో**

★ హైకోర్టు న్యాయమూర్తుల పెన్షన్‌లు ఏ నిధినుండి ఇస్తారు?

- **భారత సమీకృత నిధినుండి ఇస్తారు**

★ ఉమ్మడి హైకోర్టులు కలిగివున్న రాష్ట్రాలేవి?

- **పంజాబ్, హర్యానా, చండీఘడ్**

★ సుప్రీంకోర్టు న్యాయసమీక్షా హక్కు అంటే?

- **రాజ్యాంగానికి వ్యతిరేకం అని భావించిన సందర్భాలలో శాసనసభలు పార్లమెంట్ చేసిన చట్టాల్ని నిలుపుదల చేయుట**

★ రాజ్యాంగము 72వ అధికరణం దేనికి సంబంధించినది?

- **రాష్ట్రపతి నేరస్తులకు క్షమాభిక్ష ప్రసాదించుట**

★ ఐ.పి.సి. సెక్షన్ 53 ప్రకారం విధించబడే శిక్ష ఏమిటి?

- **మరణశిక్ష, యావజ్జీవకారాగారశిక్ష**

★ 'కొనుగోలుదారు జాగ్రత్త వహించవలె' అనే పదానికి న్యాయసంబంధమైన పదం ఏది? - **కేవేట్ ఎంప్టార్**

★ క్రిమినల్ కేసులో మొదటి సమాచారం అందజేయబడేది ఎవరికి?

- **పోలీసు అధికారికి**

★ సమ్మరీ ట్రయల్స్ అంటే ఏమిటి? - **సత్వర విచారణలు**

★ ఘాటైన మద్యం లేదా చట్ట విరుద్ధమైన వస్తువులలో వ్యాపారం చేయడాన్ని ఏమంటారు? **- బూట్ లెగ్గింగ్**

★ పౌరులకు ఒకే పౌరన్యాయానికి సంబంధించినది ఏది? **- 44 నిబంధన**

★ కాపిటల్ పనిష్మెంట్ అనగానేమి? **- మరణశిక్ష**

★ కోర్టు సమన్లు జారీ చేయడానికి కారణం ఏమిటి? **- హాజరు కమ్మని ఒత్తిడి చేయడం**

★ ఒక క్రిమినల్ కేసులో నిందితుడు ఎప్పుడు విడుదల అవుతాడు? **- ప్రాసిక్యూషన్ నిందితుని నేరం తగిన సాక్ష్యంతో నిరూపించకపోతే**

★ రాజ్యాంగపరమైన అన్యాయాలకు భాష్యాలు చేసే వేదిక ఏది? **- సుప్రీంకోర్టు**

★ సబె పూనా అనగానేమి? **- కోర్టు హాజర్ సమన్**

★ అర్‌బిట్రేషన్ అనగానేమి? **- ఒక వివాదమును మధ్యవర్తి పరిష్కారమునకు అప్పగించుట**

★ సివిల్ ప్రొసీజర్ కోర్టు ముఖ్యంగా..?**- కార్యపద్ధతి పౌరన్యాయం**

★ స్పాట్ ఎంక్వయిరీ అంటే ఏమిటి? **- అక్కడికక్కడే విచారణ**

★ శ్రీమతి ఇందిరాగాంధీ సభాహక్కుల ఉల్లంఘన చేసినట్లు ఏ కమిషన్ కనుగొన్నది? **- షా కమిషన్**

★ భారతదేశంలో ఆర్డినెన్సులు ఎవరు జారీ చేస్తారు? **- కేంద్రంలో రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్**

★ 1955 హిందూ వివాహ చట్టంలో విడాకుల గురించి ఏ భాగం వివరించినది? **- 13వ భాగం**

★ నేరస్తునకు ఆశ్రయం ఇవ్వడం ఏ చట్టం క్రిందనేరం? **- ఇండియన్ పీనల్‌కోడ్**

★ 1955 హిందూ వివాహ చట్టంలోని ఏ భాగం దాంపత్య హక్కుల పునః స్థాపనకు వీలు కలుగచేస్తుంది? **- 9వ భాగం**

★ 1954 ప్రత్యేక వివాహ చట్టం ఏమి తెలియజేస్తుంది? **- మతంతో సంబంధం లేకుండా ఇద్దరు వ్యక్తులు వివాహ మాడడాన్ని తెలియజేస్తుంది**

★ ప్రపంచ వ్యాప్తంగా మానవహక్కులకు సంబంధించిన సంఘం ఏది? **- అమ్నెస్టీ ఇంటర్నేషనల్**

★ యువజనులు, బాలనేరస్తులను విచారించు కోర్టు ఏది? **- జువెనల్ కోర్టు**

★ హోమిసైడ్ అంటే ఏమిటి? **- ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా వ్యక్తిని చంపుట అని అర్థం**

★ బీమా కాంట్రాక్టుక్రింద బీమా సంస్థకు చెల్లించే వాయిదా సొమ్మును ఏమంటారు? **- ప్రీమియం మొత్తం**

★ పుట్టిన శిశువును హత్యగావించడాన్ని ఏమని అంటారు?**- ఇన్‌ఫాంటిసైడ్**

★ ఒక దావాలో మధ్య ఉన్న అంశాన్ని నిర్ధారణ చేసే ఆదేశంను ఏమని పిలువబడుతుంది? **- ఇంటర్ లా క్యూటరీ**

★ క్రిమినల్ విషయాలలో హైకోర్టు తీర్పులపై సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకోవడం ఏ అధికరణం వలన సాధ్యమవుతుంది? **- 134**

★ 133వ అధికరణ ఏమి తెలియజేస్తుంది? **- సివిల్ విషయాలలో హైకోర్టు తీర్పు ఇచ్చినపుడు సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు**

★ తానిచ్చిన తీర్పును లేదా ఆదేశాన్ని సమీక్షించుకునే అధికారం ఏ అధికరణం క్రింద సుప్రీంకోర్టు అనుభవిస్తున్నది? **- 137వ అధికరణ**

★ ఇండియన్ పీనల్‌కోడ్ 304-ఎ సెక్షన్ ఏమి తెలియజేస్తుంది? **- విచ్చలవిడిగా అజాగ్రత్తగా వాహనాలు నడవడం వలన మరణానికి కారకులైన వారిని శిక్షిస్తుంది**

★ ఐ.పి.సి.లో ఏ సెక్షన్ హత్యగావించిన వానిని శిక్షించడానికి సంబంధించినది? **- 302 సెక్షన్**

★ ఒక వ్యక్తి భావాలను రెచ్చగొట్టి ప్రభుత్వంపట్ల ద్వేషం వ్యతిరేకతను ప్రేరేపించడాన్ని ఏమంటారు? **- ఇన్‌సైటింగ్**

★ కేంద్ర, రాష్ట్ర చట్టాలలో వైవిధ్యం వచ్చినపుడు ఏ అధికరణం రాష్ట్ర చట్టాన్ని రద్దు చేస్తున్నది? **- ఆర్టికల్ 254**

★ భారత రాష్ట్రపతిని అభిశంసించే పద్ధతిని ఏ దేశం నుండి తీసుకున్నారు? **- అమెరికా**

★ రాజ్యాంగ నిర్మాతల మేథాశక్తిని, విజ్ఞతను సూచించే భాగం రాజ్యాంగంలో ఎక్కడ పొందుపర్చారు? **- అవతారికలో**

★ ద్విపార్టీ విధానముగల దేశమేది? **- అమెరికా**

★ ఏ దేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జీవితాంతము నియమించబడతారు? **- ఇంగ్లాండ్**

★ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన సభ ఏ దేశంలో ఉన్నది? **- అమెరికా సెనేట్**

★ బహుపాలక కార్యనిర్వాహకవర్గం ఉన్న రాజ్యమేది? **- స్విట్జర్లాండ్**

★ అత్యున్నత న్యాయస్థానం యొక్క న్యాయాధి పతులను ఏ దేశ శాసనసభ ఎన్నుకొంటుంది? **- రష్యాదేశం**

★ సాధారణ చట్టానికి, రాజ్యాంగ చట్టానికి ఏ రాజ్యాంగములో బేదముంటుంది? **- దృఢ రాజ్యాంగంలో**

★ వ్యక్తి స్వేచ్చను దేనిద్వారా కాపాడవచ్చును? **- హెబియస్ కార్పస్**

★ భారతీయ ఫెడరల్ వ్యవస్థకి నమూనాగల దేశం ఏది?**- కెనడా రాజ్యం**

★ మల్టీ లేటరల్ ఒప్పందము అంటే ఏమిటి? **- ఇరువర్గాలకు మించిన వారిమధ్య జరిగే ఒప్పందము**

★ 'బ్లిట్జ్‌క్రాగ్' అనే పదానికి అర్థం ఏమిటి? **- మెరుపు యుద్ధం**

★ దివాలా తీసిన వ్యవహారాలు పరిసమాప్తం చేసే అధికారిని ఏమని అంటారు? **- అఫీషియల్ రిసీవర్**

★ 'బై లేటరల్ ఒడంబడిక' అనగానేమి? **- ఇద్దరి మధ్య జరిగే ఒడంబడిక అని అర్థం**

★ శాసనసభలో రెండు సభలు ఉండడాన్ని ఏమంటారు? **- బై కేమరల్ వ్యవస్థ**

★ 'కోర్టు మార్షల్' అనగానేమి? **- సైనిక శాసనం క్రింద వ్యక్తులను విచారించే న్యాయస్థానాన్ని కోర్టు మార్షల్ అంటారు**

★ న్యాయస్థాన ఆదేశాన్ని లేదా తీర్పును ధిక్కరించుటను ఏమంటారు? **- కంటెంప్ట్ ఆఫ్ కోర్టు**

★ కేంద్ర, రాష్ట్ర శాసనాల మధ్య ఘర్షణే ఉత్పన్నమైతే కేంద్రశాసనం చలామణి అవడాన్ని ఏ అధికరణ ప్రకారం జరుగుతుంది? **- 251వ అధికరణం**

★ ఒక రచయిత తన యొక్క రచన లేదా కళాత్మక కృషిపై సర్వహక్కులు కలిగి ఉండటాన్ని ఏమంటారు? **- కాపీరైట్**

★ ట్రిబ్యునల్ హోదా లేకుండా, న్యాయవ్యవస్థగా చలామణి అయ్యేది ఏది? **- విచారణా సంఘాలు**

★ 'అటానమీ' అంటే ఏమిటి? **- స్వపరిపాలనాధికారం**

★ జిల్లా మేజిస్ట్రేట్‌గా ఎవరు జిల్లాస్థాయిలో శాంతిభద్రతలను నిర్వహిస్తారు? **- కలెక్టర్**

★ 'లీగల్ రిప్రజెంటేటివ్' అంటే ఏమిటి? **- మరణించిన వ్యక్తి ఆస్తికి ప్రాతినిధ్యం వహించేవారు**

★ బినామీ లావాదేవీలంటే ఏమిటి? **- ఆస్తిని కొన్నవ్యక్తి తనపేరగాక మరొకరిపేర ఆస్తిని కొనడం**

★ జిల్లా కోర్టును దేనిగా పరిగణిస్తారు? **- సెషన్స్ కోర్టుగా**

★ రిమాండ్ అనగానేమి? **- విచారణా న్యాయస్థానానికి సూట్‌ను తిరిగి పంపడం**

★ 'అల్ట్రా వైర్స్' అనగా ఏమిటి?**- అధికారానికి అతీతమైనదని అర్థం**

★ శాసనశాఖ స్వరూపం, దాని వివిధ భాగాలను గురించి తెలిపే శాసనంను ఏమంటారు? **- రాజ్యాంగ శాసనం**

★ యావజ్జీవ కారాగారం అంటే పూర్తిగా మరణించేంతవరకు కారాగారవాసం అనుభవించడం కాగా, యావజ్జీవ కారాగారవాసంలోఅర్థభాగం అనుభవించాలని కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంలో అపుడు యావజ్జీవకాలాన్ని ఎంతగా పరిగణించి అందులో సగాన్ని శిక్షణ అమలు చేస్తారు? **- 20 సంవత్సరాలు**

★ పై తీర్పు ప్రకారం MLAలు కూడా పబ్లిక్ సర్వంట్లేనా? **- కాదు**

★ 'లెక్స్‌స్క్రిప్టా' అనిదేనిని అంటారు? **- స్టాట్యూట్ లా**

★ నేర పరిశోధనకు ప్రఖ్యాతిగాంచిన దేశం ఏది?**-స్కాట్లాండ్ యార్డ్**

★ శాసన క్రోడీకరణ అంటే ఏమిటి? **- ఒక అంశంపై శాసనాన్ని సంఘటిత పరచడం**

★ లోక్ అదాలత్ అంటే ఏమిటి? **- ప్రజాన్యాయస్థానం**

★ 'బెనిఫిట్ ఆఫ్ డౌట్' ఎవరికి ఇస్తారు? **- నిందితునికి**

★ శిక్ష షరతుగల పత్రంను ఏమంటారు? **- పీనల్ బాండ్**

★ ఇన్‌కమ్‌టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏ శాఖ ఆధీనంలో పనిచేస్తుంది? **- ఆర్థికశాఖ**

★ ఒక వ్యక్తిపై అపరాధం మోపడం ఏమవుతుంది? **- కమిట్**

★ న్యాయసంబంధమైన నోటీసును తీసుకోవడాన్ని ఏమంటారు? **- కాగ్నిజెన్స్**

★ 'క్రిమినల్ మిస్ అప్రాప్రియేషన్' అంటే ఏమిటి?**- నిజాయితీ లేకుండా ప్రచ్ఛన్నంగా చరాస్తిని స్వప్రయోజనాలకు వాడుకోవడం**

★ నేరదృష్టితో వేరొకరి ఆధీనంలోని ఆస్తిని వశం చేసుకోవాలని అనుకోవడాన్ని ఏమంటారు? **- క్రిమినల్ ట్రెస్‌పాస్**

★ నోటరీ పబ్లిక్ ఎవరు? **- ప్రజలకు సంబంధించిన ఏ విషయాన్నైనా తీసుకొనే అధికారం**

★ ఒక వ్యక్తిని దెబ్బకొట్టడానికి భయపెట్టడం లేదా ప్రయత్నించడం అనేది ఏ నేరం అవుతుంది? **- ఎస్సాల్ట్**

★ 'బాటరీ' అంటే అర్థం ఏమిటి? **- ఒక వ్యక్తిని వాస్తవంగా దెబ్బకొట్టడం**

★ 5వ షెడ్యూల్ భారత రాజ్యాంగంలో దేనికి సంబంధించినది? **- షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనా నియంత్రణ**

★ వేలిముద్ర శాస్త్రానికి రూపకల్పన చేసినది ఎవరు? **- విలియం హెర్షల్**

★ భర్త నిరాధరణకు గురైన భార్య, భర్త నుండి భరణంను ఏ సెక్షన్ ప్రకారం పొందే వీలుకలదు? **- సిఆర్‌పిసి 125వ సెక్షన్**

★ ప్రజల స్వేచ్ఛను ఎటువంటి న్యాయస్థానములు కాపాడగలవు? **- స్వతంత్ర ప్రతిపత్తికలవి**

★ ప్రజలు హింసకు దిగినపుడు బలప్రయోగం చేయడానికి ఆదేశాలు ఇచ్చే అధికారం ఎవరికి కలదు? **- జిల్లా మేజిస్ట్రేట్**

★ రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధిస్తారు? **- 356వ ఆర్టికల్**

★ పరిపాలక న్యాయం ఏ దేశంలో కలదు? **- ఫ్రాన్స్**

★ ప్రాథమిక హక్కులు వేటిద్వారా రక్షించబడతాయి? **- న్యాయస్థానాల ద్వారా**

★ 'డ్రాయిత్ ఎడ్మినిస్ట్రాటివ్' ఏ దేశంలో ఉన్నది? **- ఫ్రాన్స్**

★ నిజాన్ని రాబట్టడానికి శక్తివంతమైన మార్గం ఏమిటి? **- సాక్షిని క్రాస్ ఎగ్జామిన్ చేయడం**

★ ఒక వ్యక్తికి వ్యతిరేకంగా అబద్ధపు విషయాలు ఆరోపించడాన్ని న్యాయపరిభాషలో ఏమంటారు? **- డిఫమేషన్**

★ ప్రపంచంలో ఏ న్యాయస్థానానికీలేని అత్యున్నత అధికారాలు భారతదేశంలోని సుప్రీంకోర్టుకు ఉన్నాయని ప్రకటించినది ఎవరు? **- అల్లాడి కుప్పుస్వామి**

★ మైనర్ అనగా ఎవరు? **- 18 సం॥ లోపు వారు**

★ భారతదేశంలో ఆస్తిహక్కు ఏ విధంగా పరిగణించబడినది? **- చట్టబద్ధమైన హక్కు**

★ రాష్ట్రస్థాయిలో నేరస్తులకు క్షమాభిక్ష పెట్టగల వారు ఎవరు? **- గవర్నర్**

★ వెనుకబడిన తరగతుల ఉన్నతిని విచారించుటకు నియమించ బడిన కమిషన్ ఏమిటి? **- మండల్ కమిషన్**

★ కంద్రస్థాయిలో నేరస్తులకు క్షమాభిక్ష ప్రసాదించే అధికారం రాజ్యాంగం ప్రకారం ఎవరికి ఉన్నది? **- భారత రాష్ట్రపతి**

★ న్యాయసమీక్షాధికారం అనగానేమి? **- పార్లమెంట్ చేసిన చట్టాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని త్రోసిపుచ్చే అధికారం న్యాయస్థానాలకు ఉన్నది.**

★ రాజ్యాంగ సంబంధ విషయాలుగల కేసులను హైకోర్టులు పరిశీలించవచ్చునా? **- పరిశీలించవచ్చును**

★ కేంద్రం చేసే శాసనాలు రాజ్యాంగబద్ధతను నిశ్చయించే అధికారం ఎవరిది? **- సుప్రీంకోర్టు**

★ 'కోర్టులు పార్లమెంట్ యొక్క మూడవసభ' అని వ్యాఖ్యానించినదెవరు? **- జవహర్‌లాల్ నెహ్రూ**

★ రాష్ట్ర శాసనసభలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉండేటట్లు చూసే బాధ్యత రాజ్యాంగ పరంగా ఎవరికి ఉంటుంది? **- సుప్రీంకోర్టు**

★ సుప్రీంకోర్టు న్యాయమూర్తులను పదవినుండి తొలగించే అధికారం ఎవరికి కలదు? **- పార్లమెంట్ ఉభయసభలు 2/3 వంతుమెజారిటీలో తీర్మానం చేస్తే తొలగించవచ్చు.**

★ సభా సమావేశాలను రాష్ట్రపతి రద్దుచేస్తే దానిని ఏమంటారు?**- ప్రోరోగ్**

★ కేంద్రప్రభుత్వం బ్రిటీష్ ప్రభుత్వ నమూనాలో ఉండవలెనని రాజ్యాంగసభలో చెప్పినది ఎవరు? **- కె.ఎం. మున్షీ**

★ ఎన్నికల కమిషన్ ఒక......? **- స్వతంత్ర సంస్థ**

★ భారతదేశంలో 'కోర్టు ఆఫ్ రికార్డ్' అని దేనిని అంటారు?
- **సుప్రీంకోర్టు**

★ రాష్ట్రస్థాయిలో 'కోర్టు ఆఫ్ రికార్డ్' అని ఏ కోర్టును అంటారు?
- **హై కోర్టు**

★ రాష్ట్రపతి రాజ్యాంగ సంరక్షకునిగా సృష్టించబడని 'రిజర్వు శక్తి' అని వ్యాఖ్య చేసినది ఎవరు? - **ప్రొఫెసర్ కె. సంతానం**

★ 1950 జనవరి 26 నాటికి సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య ఎంత? - **ప్రధాన న్యాయమూర్తితో కలిపి 8 మంది**

★ మానవునియొక్క ప్రవర్తనను క్రమబద్ధం చేయునది ఏది?-**చట్టం**

★ 'ది హేగ్' పట్టణం ఎందుకు ప్రఖ్యాతి గాంచినది?
- **అంతర్జాతీయ న్యాయస్థానం ఉండుట వలన**

★ 'జస్ సోలి' అంటే అర్థం ఏమిటి?-**పుట్టుకతో లభించే పౌరసత్వం**

★ న్యాయశాస్త్ర విషయాలపై కేంద్రానికి సలహాలనిచ్చేదెవరు?
- **భారత అటార్నీ జనరల్**

★ అడ్వకేట్ జనరల్ పదవీ కాలం ఎంత?
- **గవర్నర్ ఆమోదం ఉన్నంతకాలం**

★ దస్తావేజులను ఏ విధంగా నిరూపించవచ్చును?
- **ప్రథమశ్రేణి, ద్వితీయశ్రేణి సాక్ష్యముల ద్వారా**

★ 144వ సెక్షన్ ఉత్తర్వు ఎంతకాలం అమలులో ఉంచవచ్చును?
- **2 నెలల వరకు**

★ క్వాసీ కాంట్రాక్టుల ప్రధానధ్యేయం ఏమిటి? - **పార్టీలు అక్రమ లాభం పొందకుండా సహజ సిద్ధమైన ధర్మం నెరవేర్చుటకు**

★ కాంట్రాక్టు న్యాయశాస్త్రంలో క్వాసీ కాంట్రాక్టులు ఏ సెక్షన్‌లో వివరించబడినాయి? - **సెక్షన్ 68 నుంచి 72 వరకు**

★ భారత సాక్ష్య చట్టం ఎప్పుడు అమలులోకి వచ్చినది?
- **సెప్టెంబర్ 1, 1872**

★ భారతీయ శిక్షా చట్టం ఏ రాష్ట్రంనకు వర్తించదు?- **జమ్మూ-కాశ్మీర్**

★ ఎన్నికలకు సంబంధించిన నేరములను భారతీయ శిక్షా స్మృతిలో ఏ సెక్షన్ యందు పేర్కొన్నారు? - **ఇండియన్ పీనల్ కోడ్ 171వ సెక్షన్**

★ ఐ.పి.సి. 307వ సెక్షన్ ఏమి తెలియజేస్తుంది?
- **హత్యా ప్రయత్నానికి సంబంధించినదిగా పేర్కొనడమైనది**

★ ఐ.పి.సి.లోని ఆత్మహత్యా ప్రయత్నం ఏ సెక్షన్‌కు సంబంధించినది?
- **309వ సెక్షన్**

★ భర్త లేక భార్య బ్రతికియుండగా ఎవరైనా వేరొక పెళ్ళి చేసుకుంటే శిక్షించుటకు ఐపిసిలో ఏ భాగంలో చెప్పారు?
- **ఇండియన్ పీనల్‌కోడ్ 494వ సెక్షన్**

★ ఐపిసి 403వ సెక్షన్ ఏమి తెలుపుతుంది? - **ఆస్తులను అక్రమంగా ఉపయోగించటం జరిగితే శిక్షించుటకు అవకాశం ఉంటుంది**

★ 'టార్ట్' అనగానేమి? - **న్యాయబద్ధమైన వ్యవహార అపకృత్యం**

★ భారతీయ శిక్షాస్మృతియందు మొత్తం అధ్యాయాలు ఎన్ని?-**23**

★ Injuria sine Damno అనగానేమి? - **న్యాయబద్ధమైన Injury చేయకుండా నష్టమును కలిగించుట**

★ మన రాజ్యాంగంలో న్యాయసమీక్ష అనే అంశాన్ని ఏ దేశపు రాజ్యాంగం నుండి గ్రహించారు? - **అమెరికా రాజ్యాంగము**

★ 24వ సవరణ రావడానికి కారణం సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు నిచ్చినది? - **గోలక్‌నాథ్ కేసు**

★ పార్లమెంట్ సభ్యుడు కాకుండానే పార్లమెంట్ కార్యకలాపాలలో పాల్గొనే అధికారం ఎవరికి కలదు? - **అటార్నీ జనరల్**

★ 'అవతారిక' రాజ్యాంగంలో భాగం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన కేసు ఏది? - **బెరిబెరి కేసు**

★ దామాషా ప్రాతినిధ్యం ఉపయోగము ఏమిటి?
- **శాసనసభ అన్ని పార్టీలకు దామాషా ప్రాతినిధ్యం**

★ 'అవతారిక' రాజ్యాంగంలో భాగమని ఏ కేసులో సుప్రీంకోర్టు పేర్కొన్నది? - **కేశవానంద భారతి కేసు**

★ చండీఘడ్ వివాదంపై పరిష్కార ప్రయత్నం చేసిన జస్టిస్ ఎవరు?
- **జస్టిస్ వెంకట్రామయ్య**

★ శాసనశాఖ చట్టం వలననే కార్యనిర్వాహకశాఖ తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారాన్ని ఏమంటారు?
- **(డెలిగేటెడ్ లెజిస్లేషన్) దత్త న్యాయం**

★ భారత రాజ్యాంగానికి ఆత్మవంటిదని ఏ భాగాన్ని పిలుస్తారు?
- **ప్రవేశిక**

★ 'ట్రెస్‌పాస్' అనగానేమి?
- **అనుమతి లేకుండా ఇతరుల ప్రాంతాలలోనికి చొరబడే నేరం**

★ పౌరులందరికీ చట్టం దృష్టిలో సమానత్వాన్ని ఏ రాజ్యాంగ అధికరణ తెలియజేస్తుంది? - **14వ అధికరణ**

★ 24వ ఆర్టికల్ ఏమి వివరిస్తుంది? - **రాజభరణాల రద్దు**

★ భారతదేశంలో వయస్సు మాత్రమే అర్హతగా అందరికీ ఓటుహక్కు ఇవ్వడాన్ని ఏమంటారు?
- **వయోజన ఓటుహక్కు (యూనివర్సల్ అడల్ట్ ఫ్రాంచైజ్)**

★ ఇద్దరిమధ్య జరిగే ఒడంబడికను ఏమంటారు?- **బై లేటరల్ ఒడంబడిక**

★ మల్టీ లేటరల్ ఒప్పందం అంటే ఏమిటి?
- **ఇరు వర్గాలకు మించిన వారి మధ్య జరిగే ఒప్పందము**

★ 'యూని కేమరల్' శాసనశాఖ అనగానేమి?
- **శాసనశాఖలో ఒకే సభ ఉండటం**

★ 'ఐరన్ కర్టన్' అనే పదం ఏ దేశానికి సంబంధించినది? - **రష్యా**

★ 'కోర్టు మార్షల్' అంటే ఏమిటి?
- **సైనిక శాసనం క్రింద వ్యక్తులను విచారించే న్యాయస్థానం**

★ శాసనశాఖ స్వరూపం, దాని వివిధ భాగాలను గురించి తెలిపే శాసనము ఏది?
- **రాజ్యాంగ శాసనం**

★ ఇండియన్ పీనల్‌కోడ్ కింద మంత్రులు పబ్లిక్ సర్వెంట్లు అని సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొంది?
- **ఆర్.ఎస్.నాయక్ Vs ఎ.ఆర్.అంతులే**

★ 'లెక్స్‌లోసి' ఏమి తెలియజేస్తుంది? - **ఆదేశపు న్యాయం**

★ ప్రతిపాదన విరమించుకోవడాన్ని ఏమంటారు? - **రివోకేషన్**

★ 'ఇంటూవైనాస్' అంటే ఏమిటి? - **సజీవుల మధ్య**

★ 'ఇంటెస్టేట్' అనగానేమి? - **వీలునామా వ్రాయని**

★ చెరచడానికి సంబంధించిన ఐపిసిలోని భాగం ఏది? - **376 సెక్షన్**

★ ఇండియన్ పీనల్‌కోడ్ 307 సెక్షన్ ప్రత్యేకత ఏమిటి?
- **హత్యా ప్రయత్నానికి సంబంధించినది**

★ ఒక అంశంపై శాసనాన్ని సంఘటిత పరచడాన్ని న్యాయ పరిభాషలో ఏమంటారు? **- శాసన క్రోడీకరణ**

★ మరణించిన వ్యక్తి ఆస్తికి ప్రాతినిధ్యము వహించే వ్యక్తిని ఏమంటారు? **- లీగల్ రిప్రజెంటేటివ్**

★ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉన్నది? **- జెనీవా**

★ మోటార్ వాహనాలు నడపడానికి లైసెన్స్ ఎవరు ఇస్తారు? **- రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ**

★ జిల్లాస్థాయిలో అత్యున్నత స్థానంలో ఉండే క్రిమినల్ కోర్టు ఏది? **- సెషన్స్ కోర్టు**

★ ఒక రాష్ట్రంలో దిగువస్థాయి న్యాయస్థానాలు ఏ కోర్టు ఆధీనంలో పనిచేస్తాయి? **- రాష్ట్ర హైకోర్టు**

★ జిల్లా మేజిస్ట్రేట్‌గా ఎవరు జిల్లాస్థాయిలో శాంతిభద్రతల నిర్వహణాధికారి? **- కలెక్టర్**

★ 'డెలిన్క్వెంట్' యువజనుల కోసం ఉన్న పాఠశాలలు ఏవి? **- బోస్టన్ పాఠశాలలు**

★ భర్త నిరాదరణకు గురైన భార్య ఏ నిబంధన ప్రకారం భర్త నుంచి పోషణ హక్కు పొందగలదు? **- సిఆర్‌పిసి సెక్షన్ 125**

★ ఏ విధమైన న్యాయస్థానాలు ప్రజల స్వేచ్ఛను రక్షించగలవు? **- స్వతంత్రప్రతిపత్తి గల న్యాయస్థానాలు**

★ చట్టపరంగా లేదా వాస్తవ విషయాల పరంగా సుప్రీంకోర్టు రాష్ట్రపతికి ఎటువంటి సలహానిస్తుంది? **- ప్రాథమిక హక్కులకు సంబంధించినది అయితే**

★ భారత సుప్రీంకోర్టును ఏ చట్టం ద్వారా ఏర్పర్చినారు? **- (1935 భారతప్రభుత్వ చట్టం) రాజ్యాంగము ద్వారా**

★ 'జూరి స్ప్రుడెన్స్' అనగానేమి? **- న్యాయశాస్త్ర అధ్యయనము**

★ అంతర్జాతీయ న్యాయానికి, ఒడంబడికలకు బద్ధులై ఉండటం ఏ అధికరణ క్రిందకు వస్తుంది? **- ఆర్టికల్ 51**

★ 34వ అధికరణం సుప్రీంకోర్టుకు ఏ విధమైన ఆదేశాలు రిట్లు జారీ చేసే అధికారం ఇస్తుంది? **- మాండమస్**

★ 'కాసా మోర్టిస్' అనే పదానికి న్యాయసంబంధమైన అర్థం ఏమిటి? **- మరణాన్ని సూచించడానికి ఉపయోగిస్తారు**

★ వీలునామా ప్రకారం ఆస్తిపై పరస్పరంగా సంక్రమించే మిగులు హక్కు ఏది? **- క్రాస్ రిమైండర్స్**

★ ఒక క్రిమినల్ కేసులో నిందితుడు విడుదలయ్యేది ఎప్పుడు? **- ప్రాసిక్యూషన్ నిందితుని నేరం తగిన సాక్ష్యంతో నిరూపించకపోతే**

★ 'కోర్టు సమన్లు' జారీ చేయడానికి కారణం ఏమిటి? **- హాజరుకమ్మని వత్తిడి చేయడం**

★ 'సబ్ ప్యూనా' అనగానేమి? **- కోర్టు హాజరు సమను**

★ 'ఆర్‌బిటేషన్' అనగానేమి? **- ఒక వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి అప్పగించడం**

★ క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ కాంట్రాక్ట్ అనగానేమి? **- ఒప్పంద భంగనేరం**

★ 'క్రిమినల్ మిస్ అప్రోప్రియేషన్' అనగానేమి? **- దుర్వినియోగ నేరం**

★ 'డెకాయిటీ' అంటే ఏమిటి? **- 5 లేదా అంతకంటే ఎక్కువ మంది చేసే దొంగతనం**

★ ఒక సంస్థ యజమాని తనచేయిదాటి పోయిన వ్యాపార పరిస్థితులలో ఉద్యోగం కల్పించిన ప్రాంతాన్ని మూసివేయడం ఏమవుతుంది? **- లే ఆఫ్**

★ కేంద్ర నిఘా విభాగం కమిషనర్ లక్ష్యం? **- ప్రభుత్వోద్యోగుల అవినీతి కేసులు నిరోధించుట**

★ క్రిమినల్ కేసులో 'బెనిఫిట్ ఆఫ్ డౌట్' ఎవరికి లభిస్తుంది? **- నిందితునికి**

★ 'పీనల్ బాండ్' అనగానేమి? **- శిక్ష షరతులగల పత్రం**

★ హత్యానేరం దిగువ న్యాయస్థానాలలో ఏ స్థాయి జడ్జిచే విచారించబడుతుంది? **- జిల్లాజడ్జి**

★ పార్టీ ఫిరాయింపుల్ని నిషేధించిన చట్టం? **- 52వ రాజ్యాంగ సవరణ చట్టం**

★ రాజ్యాంగంలో ఏ భాగాన్ని కోర్టు ద్వారా అమలు జరిపించవచ్చు? **- 3వ భాగం ప్రాథమిక హక్కులు**

★ కేంద్ర, రాష్ట్ర చట్టాలలో వైవిధ్యం వచ్చినపుడు ఏ అధికరణ రాష్ట్ర చట్టాన్ని రద్దు చేస్తున్నది? **- 251 ఆర్టికల్**

★ ఏ కేసులో ప్రాథమిక హక్కులపై ఆదేశిక సూత్రాల ఆధిక్యతని సుప్రీంకోర్టు తిరస్కరించింది? **- మినర్వామిల్స్ కేసు (1980)**

★ రాజ్యాంగ నిర్మాతల విజ్ఞతని, మేధను సూచించే భాగం ఏది? **- అవతారిక**

★ సుప్రీంకోర్టు ఏ కేసులో చెప్పిన తీర్పు ఫలితంగా ఒక రాజ్యాంగ సవరణ అవసరమైనది? **- గోలక్‌నాథ్‌కేసు**

★ లీగల్ సర్వీసెస్ డే గా ఏ రోజును జరుపుకుంటారు? **- నవంబర్ 9**

★ నేషనల్ లా డేగా ఏ రోజును జరుపుకుంటారు? **- నవంబర్ 26**

★ ప్రపంచంలో అత్యంత పురాతన రాజ్యాంగం ఏది?**- అమెరికా (1789)**

★ ప్రపంచంలో అత్యధికసార్లు సవరించబడిన రాజ్యాంగం ఏది? **- భారత రాజ్యాంగం**

★ గతం నుండి సంక్రమించి భవిష్యత్తులో పరీక్షకు నిలబడేదిగా రాజ్యాంగాన్ని వర్ణించినది ఎవరు? **- జెన్నింగ్స్**

★ హత్యకు ప్రయత్నించడం అనేది ఏ సెక్షన్ కింద నేరం? **- 307**

★ ఆస్ట్రేలియన్ దేశపు సర్వోన్నతన్యాయస్థానాన్ని ఏమని పిలుస్తారు? **- హైకోర్టు**

★ రాజ్యాంగ సభకు సలహాదారుడిగా వ్యవహరించినది ఎవరు? **- బి.ఎన్. రావు**

★ 1945లో హిందూకోడ్ బిల్లు కమిటీకి అధ్యక్షత వహించినది ఎవరు? **- బి.ఎన్.రావు**

★ కాంగ్రెస్ పార్టీకి చెందని ఏ వ్యక్తి నెహ్రూ ప్రభుత్వంలో భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు? **- డాక్టర్ అంబేద్కర్**

★ హిందూకోడ్ బిల్లును ఎన్ని భాగాలుగా విభజించి ఆమోదించారు? **- నాలుగు**

512\. హిందూకోడ్ బిల్లులోని భాగాలను ఎప్పుడు ఆమోదించారు?

**- 1. హిందూ మారేజ్ యాక్ట్ - 1955**

**2. హిందూ మైనారిటీ అండ్ గార్డియన్‌షిప్ యాక్ట్ - 1956**

**3. హిందూ అడాప్షన్ అండ్ మెయింటనెన్స్ యాక్ట్ - 1956**

**4. హిందూ వారసత్వ చట్టం - 1956**

★ షరియత్ (అమలు) చట్టం ఎప్పుడు చేయబడింది? - 1939

★ దక్షిణాఫ్రికా రాజ్యాంగం ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది? - 1995

★ అమెరికా, కెనడా, ఫ్రెంచి, స్విట్జర్లాండ్, దక్షిణాఫ్రికా రాజ్యాంగాలు...?
**- లిఖిత రాజ్యాంగాలు**

★ బ్రిటన్, న్యూజిలాండ్ రాజ్యాంగాలు **- అలిఖిత రాజ్యాంగాలు**

★ ప్రపంచంలో అత్యంత చిన్న రాజ్యాంగం ఏది?
**- అమెరికా (7 ఆర్టికల్స్, 27 సవరణలు)**

★ భారత రాజ్యాంగంలో ప్రస్తుతం ఉన్న ఆర్టికల్స్ ఎన్ని? - 445

★ మాగ్నాకార్టాపై సంతకాలు జరిగిన సంవత్సరం ఏది? - 1215

★ ప్రాథమిక హక్కులకు అత్యంత పురాతన ఆధారంగా దేనిని పేర్కొనవచ్చు?
**- మాగ్నాకార్టా**

★ ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలో పేర్కొనబడిన అంశాలు ఎన్ని?
**- 98, 59, 52**

★ అమెరికాలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీవిరమణ వయస్సు ఎంత? **- వారికి నిర్ణీత పదవీ విరమణ వయస్సులేదు.**

★ స్త్రీ పురుషులు ఒకే జీవిత భాగస్వామిని కలిగి ఉండాలనే నియమాన్ని మొదటగా ప్రవచించిన మతం ఏది? **- క్రైస్తవ మతం**

★ శారదా చట్టం చేయబడిన సంవత్సరం ఏది? -1929

★ 18 సంవత్సరాలలోపు బాలికను 21 సంవత్సరాల లోపు బాలుడికి ఇచ్చి వివాహం జరిగింది. ఈ వివాహాన్ని కోర్టు చెల్లదని తీర్పు ఇవ్వవచ్చునా?
**- ఇవ్వరాదు**

★ విడాకులు మంజూరు అయిన తరువాత కనీసం ఎంతకాలంపాటు వివాహం చేసుకోరాదు?
**- 6 నెలలు**

★ ప్రజాస్వామ్యాన్ని చెడ్డ తరహా ప్రభుత్వం (Democracy is a bad form of government)గా పేర్కొన్నది ఎవరు? **- అరిస్టాటిల్**

★ రాజ్యాంగంలో సోషలిస్ట్, సెక్యులర్ అనే పదాలు ఎప్పుడు చేర్చారు?
**- 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా(1976లో)**

★ ఏ చట్టాలను అన్ని చట్టాలకు భూమికగా పేర్కొంటారు?
**- రోమన్ చట్టాలను**

★ రూల్ ఆఫ్ లా గురించి చెప్పినది ఎవరు? **- డైసి**

★ జుడిషియల్ రివ్యూకు వీలు కల్పిస్తున్న ఆర్టికల్ ఏది?
**- 13 వ ఆర్టికల్**

★ రిట్లు జారీచేయు అధికారపరిధి సుప్రీం, హైకోర్టులలో దేనికి ఎక్కువ?
**- హైకోర్టుకు**

★ భారతదేశంలోని ఏదేని ప్రాంతాన్ని ఇతర దేశాలకు అప్పగించే అధికారం ప్రభుత్వానికి ఉన్నదా?
**- పార్లమెంటు అనుమతితో అప్పగించవచ్చును.**

★ హత్యనేరంను ఏ సెక్షను కింద విచారిస్తారు? - 302

★ ఆత్మహత్యా ప్రయత్నం ఐ.పి.సి.లోని ఏసెక్షన్ ప్రకారం నేరం? - 309

★ కంపెనీలు మరియు లీగల్ పర్సన్స్ కూడా దేశ పౌరుల కిందకు వస్తారా? **- వీరు దేశపౌరులు కారు.**

★ రాజ్యాంగంలో మొదటిసారిగా ప్రాథమికహక్కులు ప్రవేశపెట్టిన దేశం ఏది? **- అమెరికా**

★ రాజ్యం(State)ను ఏ ఆర్టికల్ లో నిర్వచించారు? - 12

★ భార్యాభర్తల మధ్య విడాకుల అవకాశం కల్పించిన తొలిదేశం ఏది?
**- జపాన్**

★ రాజ్యాంగ ధర్మాసనం(Constitutional Bench) అంటే ఎంతమంది న్యాయమూర్తులు కనీసంగా ఉండాలి? **- ఐదుగురు**

★ రిట్లు జారీచేయు అధికారంను సుప్రీంకోర్టు, హైకోర్టులకు కల్పిస్తున్న ఆర్టికల్స్ ఏవి? **- 32, 226 లు వరుసగా**

★ న్యాయసమీక్ష (జ్యుడీషియల్ రివ్యూ)కు మాతృకలుగా పేర్కొనే కేసులు ఏవి?

**- డా. బాన్‌హామ్స్ కేసు (1610, యు.కె) మార్బరి Vs మాడిసన్ కేసు (1803, యు.ఎస్.ఎ)**

★ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌కు న్యాయసమీక్ష చేసే అధికారం ఉన్నదా ?
**- ఉన్నదని చంద్రకుమార్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది.**

❄❄❄❄